# సమాజలక్షణం



సింగరాజు రామచంద్రమూర్తి

మా లక్ష్మీకాంతం బాబాయి దగ్గరనుంచి నాకు ఉత్తరం వచ్చింది. దాని సారాంశం —

ఆయన రెండవ కుమారుడు నా కన్న కొంచెం చిన్నవాడు. ఇంజనీరుగా ఉత్తర హిందూస్థానంలో పని చేస్తున్నాడు. వాడు మావాడు నెలకోసారి మన ప్రాంతానికి వస్తుంటాడు. అక్కడి తిండి వాడి వంటికి పడలేదట. అసలే ఒక్క పేగు కదురా వాడిది. అక్కడి రొట్టెలూ అవీ వాడికి బరువు చేస్తున్నాయట. అందువలన వాడి కిహ పెళ్ళి చేసేస్తే వాడికీ ఇబ్బంది ఉండదు. మనకీ మరోక బాధ్యత వదిలిపోతుంది అన్నది మా బాబాయి అభిప్రాయం.

అయితే మగ పిల్లవాడి పెళ్ళి విషయంలో నా అవసరం ఎక్కడా అన్న అనుమానం రావచ్చును. నాకూ అదే అనుమానం కలిగింది. ఆడపిల్లలయితే దగ్గర బంధువులంతా పూనుకుంటే తప్ప 'ఒకింటిది' కాదు. మగవాడికి ఆ బాధే లేదు. మా వాడు ఉద్యోగం చేస్తున్నాడు. 'పెళ్ళి చేయవలసి ఉంది' అనడం తరువాయి ఇంటి చుట్టూ ఆడపిల్లల తండ్రులు వాలిపోతారు కదా!

"నాకు నీ సాయం కావాలిరా ఈ విషయంలో. మా వూళ్ళోనే ఒకమ్మాయి ఉందట.—మొన్ననే వాళ్ళు మనకి అప్లికేషన్ పెట్టుకున్నారు. నా కిద్దరే కొడుకులు కదా. వీడిక్కూడా సంప్రదాయమైన పిల్ల, అణుకువ కలది తెచ్చి చేశానా ఈ జన్మకి సార్థకత పొందినట్టే! పెద్ద కోడలు మన శేషుగాడి పెళ్ళాన్ని ఎరుగుదువుగదా! చాలా బుద్ధిమంతురాలు.

కనుక నువ్వు కొంచెం వీళ్ళ విషయం విచారించి నాకు రాయాలి. చాలా జాగ్రత్తగా అన్ని విషయాలూ వాకబుచేసి మరీ రాయి. పండగకి వాడు వచ్చినప్పుడు చూపిద్దాం. అమ్మాయి అన్నగారట — ఫోటో పంపాడు పిల్లది. చాలా బావుంది. అందువల్ల మిగిలిన విషయాల్లో నువ్వు సర్టిఫికెట్టిస్తే ..." కింద అడ్రసు వగైరాలు రాశారు — ఆ అమ్మాయి వాళ్ళది.

పని కొంచెం బరువయిందే. అయితే నా కిందులో ఒక సౌలువుంది. నేను ఉద్యోగ రీత్యా ఉంటున్న ఈ వూరొక పెద్ద పల్లెటూరుగా అనిపిస్తుంది. జనసంఖ్య లక్షకు పైగా ఉన్నా అక్కడి వారి ప్రత్యేకత పూర్వాశ్రమంలోని ఆ పల్లెటూరి లక్షణా లుంచుకోవడమే. వూళ్ళోని అన్ని విషయాలూ అందరికీ కావాలి. అటువంటి ఆ వూళ్ళో ఉన్న అన్ని ఆఫీసుల్లోకి పెద్దది మాది. పనిచేస్తున్నది అయిదారు వందల మందిమి కావటాన వూరిలోని అన్ని ప్రాంతాలనుంచి మా ఆఫీసుకి ప్రాతినిధ్యం ఉంది.

అందువల్ల కంప్యూటర్ కి సమస్యని ఎక్కిస్తే సమాధానం వచ్చినంత వేగంగానూ మేం ఈ వూరిలో ఎవరి గురించయినా వివరాలు సేకరించగలం! ఒక్కొక్కప్పుడు మరీ ప్రమాదకరంగా పరిణమించవచ్చును కూడా. ఎవరు ఎక్కడికి వెళ్ళిందీ ఏం చేసిందీ మర్నాడు పొద్దున్న అందరికి తెలిసిపోతుంది. అయితే ఈ ఇబ్బంది కొంచెం షోకిలా పురుషులకే గాని అందరికీ కాదు. ఉదాహరణకి రాత్రి ఫలానా వాడు తాగి కక్కుకున్నాడట బస్టాండులో అన్న మాట అందరికీ తెలియడం ఆ 'ఫలానా' వారికి ఇబ్బందే కదా మరి.

ఇన్ని సౌకర్యాలు కలవాడిని కావటాన మా బాబాయి రాసిన ఉత్తరం నాకు పెద్దగా ఇబ్బంది కలిగించలేదు. మర్నాడు రాగనే ఈ విషయం మీద విచారణ చేసి ఆ కుటుంబం గురించి కనుక్కుందాం అని తీర్మానించుకున్నాను.

మర్నాడు నేను ఆఫీసుకు వెళ్ళగానే "మీకోసం ఎవరో వచ్చారు సార్" అన్నాడు మా తుకారాం.

వచ్చినవాళ్ళని నేను ఎరుగక పోవడంతో "రండి రండి" అంటూ కుర్చీ చూపించాను.

"మీరు నన్నెరుగరు లెండి సార్! నేను మాత్రం మిమ్మల్ని చూసేందుకు ఆరాటపడుతున్నాను" అన్నాడతను.

నేను కొంచెంగా కథలు రాస్తుండడం, అవి పడుతుండడం జరుగుతుంటుంది. అందువలన అలా

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధ సినిమా వారపత్రిక

రెండూ ఎన్నికైనవే

ప్రిన్స్ మరియు డీలక్సు

ప్రతి గృహిణికీ అవసరమైన ఏడు
వివిధ పరిమాణాల్లో తయారు
కాబడిన ప్రిన్స్ మరియు డీలక్సు
ప్రెషరు కుక్కర్లు శ్రమ తక్కువ,
వంటచెరుకు తక్కువ.
ఈరెండు నమూనాలు ముఖ్యంగా
శ్రేష్ఠతే ధ్యేయంగా
రూపొందించ బడ్డాయి.

తయారీ లోపాలకు గ్యారంటీ కలదు.

రక్షణకు, గట్టిదనానికి,
మన్నికకు, ఎన్నికకు నమ్మకమైనవి
దేవీదయాల్
ప్రెషరు కుక్కర్లు.



దేవీదయాల్
అల్యూమినియం ఇండస్ట్రీస్ (ప్రై.) లి.
ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ - 201 005

ఎగుమతి నిర్వాహకులు :
వేకోమెటల్ ఇండస్ట్రీస్ (ప్రై.) లి.
రియా, కారుఖానా, బొంబాయి - 400010.

ISI Approved

వ్యాపార భోగట్టాలకు : మాయా ఎంటర్‌ప్రైజెస్
గిలాట్ మాన్షన్, 4—5, జి. కె. టెంపిల్ స్ట్రీట్, చిక్‌పేట క్రాస్, బెంగుళూరు.

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్లు :

గుప్తా స్టీల్‌పాలెస్, చిక్కడపల్లి, హైదరాబాద్ • స్టీల్‌పాలెస్, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్ • దక్కన్ ఐరన్‌వర్క్స్, కింగ్స్‌వే, సికింద్రాబాద్ • శ్యాన్ ఏజన్సీవే, కింగ్స్‌వే, సికింద్రాబాద్ • వెంకటేశ్వర స్టెయిన్‌లెస్‌స్టీల్ (బాన్ మర్చంట్స్), మెయిన్‌రోడ్, పెద్దపల్లి (కరీంనగర్‌జిల్లా) • పి. సత్యనారాయణ స్టెయిన్‌లెస్‌స్టీల్ షాపు, కరీంనగర్ • రవి స్టీల్ పాలెస్, హౌస్ ఆఫ్ వావెర్టీస్, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు జె. పి. ఎన్. రోడ్, వరంగల్ • కో—ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, సూపర్‌బజార్, వరంగల్.

స్టాకిస్టుల లిస్టు :

శ్రీ భవానీ స్టీల్‌కార్నర్, వి.హెచ్.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్, బెసెంటిరోడ్, గవర్నర్‌పేట, విజయవాడ—2 • మాతా ఎంటర్‌ప్రైజెస్, 11—1—66, స్టేషన్‌రోడ్, గుంటూరు—522 001 • బొడ్డు రామయ్య, మెయిన్‌రోడ్, 23, గోడౌన్స్, విశాఖపట్నం—530 001 • నవభారత్ ఫాన్సీ జనరల్ స్టోర్స్, మెయిన్‌రోడ్, సూర్యాపేట—508 213 • న్యూ గుప్తా (ట్రేడర్స్), షా బజార్, మహబూబ్‌నగర్ • రావ్స్ ఎంటర్‌ప్రైజెస్, 52, 159 బాప్టిస్టుచర్చ్‌రోడ్, కర్నూలు.

కలుసుకోవాలని వచ్చిన వ్యక్తి అనుకుని లవ్వి "కాఫీ తాగుదాం రండి" అన్నాను.

"అబ్బెబ్బె, వద్దు సార్. మీతో చిన్న పనుండి వచ్చాను" అన్నా డతను.

"చెప్పండి."

"మా సిస్టర్ పెళ్ళికి ఉందండి" అన్నా డతను.

నేను కొంచెం ఇబ్బందిగా ఫీలయ్యాను. నా కీటీవలనే పెళ్ళి అయిపోయింది. అయితే మా ఆవిడ చదువుకుంటుండటం వలన, అందులోనూ సంవత్సరం పూర్తి కావస్తున్నందున వంటరిగానే ఉంటున్నాను. తను పుట్టింటిలోనే ఉండి చదువుకుంటోంది. బహుశా మధ్యవర్తుల చిట్టాల్లో నాకు పెళ్ళి అయిపోయినట్లు నమోదయి ఉండదు.

"లక్ష్మీకాంతంగారు మీ బాబాయిగారేట కదండీ! వాళ్ళబ్బాయి గురించి వెళ్ళి వచ్చాను' అన్నా డతనే మళ్ళీ.

అర్థమయిపోయింది. వచ్చినవాడు నేను కలుద్దామనుకుంటున్న వాళ్ళే!

"పండగ శలవలకు వస్తాడట కదండీ వాళ్ళ అబ్బాయి. వివరాలకి మిమ్మల్ని కలవమన్నా రాయన."

"ఆ. సంతోషమండి. మా వాడు చాలా మంచి కుర్రాడు. చదువుకున్నన్నాళ్ళు చదువు ధ్యాస, ఇప్పుడు ఉద్యోగం ధ్యాస! బుద్ధిమంతుడు" అన్నాను.

కాసేపు మాట్లాడి తనేంచేస్తున్నాడో చెప్పి అతను వెళ్ళిపోయాడు.

ఆ అమ్మాయి సెలెక్షన్‌లో మొదట పెట్టు నేనే కదా మరి! నేను పాస్ మార్కులు వేస్తేనే చూపుల తతంగంలోకి వెడుతుంది.

అతను వెళ్ళగానే మా సాంబమూర్తి వచ్చాడు. నా దగ్గరకు. "ఎవరతను?" అడిగాడు.

టూకీగా చెప్పాను వివరాలు.

"అలా చెప్పు. ఏమిటి వీడొచ్చాడని అనుకుంటున్నాను. రమ్మంటాడా ఇంటికి? అయినా మీ బాబాయికి ఈ సంబంధం చెప్పింది ఎవరుట? నువ్వు కాదుకదు!"

నవ్వాను. "వీళ్ళని గురించి నే నసలు ఎరగను?"

"అలా చెప్పు మరి. తెలిస్తే నువ్వేమిటి ఈ సంబంధం చేసుకోమని రికమెండ్ చేయడమేమిటి అని ఆశ్చర్యం వేసింది."

అంతలోనే ప్రసాదరావు వచ్చాడు. "చూశావుగా వచ్చిన కుర్రాడిని — పెళ్ళి సంబంధంట! వాళ్ళ చెల్లెలిని మన వాడి బాబాయి కొడుక్కి!" నవ్వుతూ చెప్పాడు సాంబమూర్తి.

ప్రసాదరావు "నిజమే? చెప్పావా మనవాడికి మరి వివరాలు! ఒప్పుల్లే పోనీ. మన వాడు రచయిత గారు కదు! రవి గాంచనిది కవి కాంచును" అన్నాడు.

"చూడు సాంబమూర్తి! మిమ్మల్నెవర్ని అడుగుదామా అని చూస్తున్నాను — నిన్నటినుంచి! నే నీ వూరికి కొత్త అని నీకూ తెలుసు. మా బాబాయి వివరాలు కనుక్కునే బాధ్యత నా కప్పగించాడు. మనం పచ్చజెండా వూపితే పెళ్ళికొడుకొచ్చి పెళ్ళి తగిలించుకుని వెళ్ళిపోతాడు."

"చిరాకు పుట్టించే విషయమనుకో. అయినా అడిగినాక తెలిసి చెప్పక పోవడం తప్పు." సాంబమూర్తి

కూర్చున్నాడు.

అతను చెప్పినదాని సారాంశం —

"ఇప్పుడొచ్చి నతనికి అక్క చెల్లెళ్ళు నలుగురు. తల్లి ఉంది. తండ్రిపోయి పది సంవత్సరాలయి ఉంటుంది. ఆడపిల్లలంతా తల్లిపోలికే. చాలా బావుంటారు. కనకే మొగుడు పోయినా ఆవిడ నెగ్గుకు రాగలిగింది!"

"అంటే?" అనడిగాను.

"ఈ 'రిలీ' పేరు మోసిన ప్లీడరుగా రున్నా రొకాయన. బాగా సంపాదించాడు. ఆయన అండ జేరిం దీవిడ మొగుడు పోగానే."

"అంటే ... ఆయన దగ్గరనే ఉంటోందా?"

"లేదు. సెపరేట్‌గానే ఉంటుంది. అయితే ప్లీడరు రాకపోకలు సాగిస్తున్నా రన్నమాట. ప్రౌఢ వయసులో విధవరాలయింది కద — అప్పటినుంచి ప్లీడరుగారు తీసుకున్నారు మేనేజిమెంటు అటు ఆస్తి మీద, ఇటు ఈవిడమీద" నవ్వాడు సాంబమూర్తి.

"నిజమే నంటావా?"

"వూరందరికి తెలుసు. అందుకనే పొరుగూరి సంబంధం అవసరమయింది."

తనకి తెలిసినంతవరకూ సాంబమూర్తి చెప్పినది నిజమేనని ప్రసాదరావుకూడా చెప్పాడు.

ప్రాణం ఉసూరుమంది — రాక రాక పెద్దరికం చేసే అవకాశం వచ్చి జారిపోతోందే అని! అయినా మనసుమాత్రం లొంగిపోలేదు. ప్రతి విషయానికి రెండు పక్కా లుంటాయి. ఆవిడని అడుగుతే ఆవిడ వైపు కథ చెబుతుంది — ఏ పరిస్థితులో అలా జరిగిపోయుండును!

మర్నాడు సాయంత్రం ఆఫీసు వదిలేసరికి వచ్చేశా డతను. చూడగానే అనిపించింది 'ఇంత మగాడింట్లో ఉండి ఎలా సహించాడు?' అని. అయితే డబ్బవసరం అటువంటిది అని సర్దుకున్నాను.

"పోదాం గురువుగారూ!" అన్నా డతను.

చక్కటి పెద్ద డాబా వాళ్ళది. పెద్ద ఆవరణలో ఉన్న అది వాళ్ళ స్వంతమేనట. అదికాక పొలా లున్నాయి. "నాన్నగారి అమాయకత్వం వలన బాగా నష్టపోయాం మాస్టారూ" అన్నా డతను. అతని పేరు గోపాలరావుట.

చక్కటి పాట వినబడింది లోపలకు వెడుతూంటే. "టేప్ రికార్డరా?" అడిగాను గోపాలరావుని —

"కాదండి, మా సిస్టర్. చాలా బాగా పాడుతుంది. రేడియో ఆర్టిస్ట్. వీణకూడా బాగా వాయిస్తుంది."

కిటికీలకి తలుపులకి తెరలు కట్టి ఉన్నాయి. ఎదురుగా హాల్లోకి ప్రవేశించగానే పాట ఆగిపోయింది. సోఫాలో కూర్చున్న అమ్మాయి లేచి నిలబడి ఒక్క క్షణం ఆగి లోపలికి వెళ్ళి పోయింది. "సుజీ! అమ్మకి చెప్పు వారు వచ్చారని. తనేనండి ఇప్పుడు మారేజి కుంది" అన్నాడతను.

ఈ పెళ్ళి జరుగుతే మా రమణ చాలా అదృష్ట వంతు డనిపించింది. "కాఫీ వద్దుగాని కూర్చోండి, ఫరవాలేదు. మీ పాట చాలా బాగుంది. బాగాపాడారు" అన్నాను. నా ధోరణకి నాకే ఆశ్చర్యం వేసింది. ఇదివరకు ఆడపిల్లలతో మాట్లాడవలసి వస్తే భయపడే వాడిని. పెళ్ళయాక మనిషికి బాలెన్స్ వస్తుం దనుకుంటాను.

**FREE !!!** ముత్యాల సరాలు ఉచితం!!

# మతం - మారు మనస్సు

మతం మార్చుకోవడం మారు మనస్సు పొందటం కాదు. అనేకులు క్రైస్తవమతము అవలంబించినను, వారందరూ నిజ క్రైస్తవులు కాలేరు. "నా ఆజ్ఞలను గైకొనువాడే నన్ను ప్రేమించువాడ"ని క్రీస్తు పలికాడు. ప్రభువు ప్రకటించిన దానిని తన ప్రవర్తనలో చూపువాడే నిజక్రైస్తవుడు. మతమును మార్చుకొనుటలో మన పరిస్థితులు మారవచ్చును గాని వ్యక్తి మారడు. అందువలన మతాసక్తులైన ఆనాటి పరిసయ్యులను, శాస్త్రజ్ఞులను ప్రభువు వేషధారులని, సర్పములని, లపవేషులని, అంధులని, సర్ప సంతానమని, అంధులైన మార్గదర్శకులని, సున్నము వేసిన సమాధులని పిలిచాడు. "మీరు మనస్సు మార్చుకొని బిడ్డల వంటివారైతేనే గాని, పరలోక రాజ్యములో ప్రవేశింపరని నిశ్చయముగ మీతో చెప్పుచున్నా"నని క్రీస్తు ప్రభువు పలికాడు.

మనస్సు మారుటవలన మానవుని జీవిత స్థితియే మారును. తాగుబోతు స్వస్థచిత్తునిగా, దొంగ సభ్య పౌరుడుగా, లంచగొండి యథార్థపరుడుగా మారగలరు. ఏసుక్రీస్తు ఆదేశించినది ఇలా మనస్సును గూర్చిన మార్పుగాని మతమును గూర్చిన మార్పుకాదు. మతం మార్పుల వలన వచ్చే మార్పు తాత్కాలికం. చదివిస్తామంటే క్రైస్తవులవుతారు. ఉద్యోగాలిస్తామంటే హరిజను లవుతారు. భూములిస్తామంటే, మంచి పదవు లొస్తాయంటే మహమ్మదీయులుగా మారుతారు. ఇదంతా మతం పేరు మార్చుకోడం, తప్ప మరేదియూ కాదు. అయితే నిజముగా క్రీస్తు కృపవలన మనసు మార్చుకొని క్రీస్తును సేవించే వ్యక్తి తాను నమ్మిన సత్యం కోసం తన ప్రాణాన్ని సైతం సమర్పించగలడు. ఆది క్రైస్తవ సంఘము క్రీస్తుకొరకు చెరసాలకు వెళ్ళారు. సింహాల బోనులో త్రోయబడ్డారు. సజీవ దహన మయ్యారు. రాళ్ళతో కొట్టబడ్డారు. కత్తితో చంపబడ్డారు. దేనికైనా తెగించి క్రీస్తుకోసం నిలబడ్డారు. మానవుడు మతం మార్చుకొంటే చాలదు. వారి బ్రతుకులు మారాలి. వారి శీలం మారాలి. అంతర్యంలో మార్పు లేనియెడల అది వట్టి వేషధారణ. క్రీస్తు సువార్త యొక్క ఏకైక లక్ష్యం హృదయ పరివర్తన. నైతికంగా, ఆధ్యాత్మికంగా, మానసికంగా, దిగజారిపోవుచున్న మానవునికి అది ఎంతో అవసర మనేది నిర్వివాదాంశం. మానవుడు ఆశించే నవ్య ప్రపంచానికి పునాదులు ఈ నైతిక సౌశీల్యం మీదే వుండాలి. మానవులలో స్వార్థం, లౌకిక ప్రాపకాల కోసం ఆశ నశించి, వాడు విశ్వమానవాభ్యుదయానికి పాటు పడాలన్నా, సర్వ మానవకోటి మధ్య వైషమ్యాలు, విరోధాలు నశించి, విశ్వమంతా ప్రేమబంధంతో కట్టుబడాలన్నా మానవునిలో మానసిక పరివర్తన ఎంతో అవసరం. సౌశీల్యస్వరూపుడైన క్రీస్తును అంగీకరించుటయే మారుమనస్సు. అదే నిజమైన హృదయ పరివర్తన. ఆ ప్రభువును లోకముతో పంచుకొనుటయే సువార్త ఏకైక లక్ష్యంగాని, క్రైస్తవమత వ్యాపకం కాదు.

-చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీ యింట్లో కూర్చొని బైబిల్ పరిశోధన మీద చక్కటి సర్టిఫికేట్ పొందాలన్నా బైబిల్‌కు సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుపై మీ అడ్రసు స్పష్టంగా వ్రాయమండి.

పోస్టు ఖర్చులు కూడా మావే.

ఎస్. జాన్ డేవిడ్
పోస్ట్‌బాక్స్ నెం. 12
చిలకలూరిపేట
గుంటూరు జిల్లా ఆం. ప్ర.
A.M.G.

Gospel Message Inserted by A.M.G.

లోపలనుంచి వాళ్ళమ్మగారులా గుంది వచ్చింది. ఆవిడ వెంట మరో ఇద్దరు ఆడపిల్లలు వచ్చారు. నేను విన్నది నిజమే అందరూ చాలా బావున్నారు. అయితే ఆ 'నిజం కావడం' ఇక్కడితోనే ఆగిపోతే బావుండుననిపించింది.

వాళ్ళమ్మ వచ్చాక సుజాతకి ధైర్యం వచ్చినట్లుంది. "మీ కథలు చదువుతుంటానండి. బావుంటాయి. ఈయనే నమ్మ ..." అని పూర్తిచేయకుండానే ఆపేసింది.

నేను వచ్చిన హోదా ఇప్పుడు వేరు కదా మరి—సిగ్గుపడింది!

"పెద్దది సుశీల. ఆఫీసుకి వెళ్ళింది" అన్నారావిడ.

"మీరు సెకండన్న మాట" అన్నాను సుజాత వైపు తిరిగి.

"అవునండి. సుశీలకి పెళ్ళి కాలేదు. చేసుకోనంది" అంది వాళ్ళమ్మగారే మళ్ళీ.

ట్రేనిండా కాఫీలు పెట్టుకుని ఒక పిల్ల వచ్చింది లోపలికి. సుజాత లేచి ఆ కాఫీలు అందరికీ అందించింది తాగేశాను. కాఫీ చాలా బాగుంది.

"మీరు మా అబ్బాయి లాంటి వారు. అందువలన ధైర్యం చేసి రెండు మాటలు చెబుదామని ఉంది నాకు" అంది ఆవిడ.

"తప్పకుండా చెప్పండి" అన్నాను.

అమ్మాయిలంతా మాటాడకుండా లేచి లోపలికి వెళ్ళి పోయారు. వాక్కూడా వాతావరణం వేడెక్కినట్లనిపించింది. అక్కడ ఇక నేను, ఆవిడ, గోపాలరావు మిగిలాము. అతను తలవంచుకుని తదేకంగా నేలవంకనే చూస్తున్నాడు.

"మీరు ఈ వూరివారే నవుకుంటాను" అడిగింది ఆవిడ.

"లేదండి. ఉద్యోగరీత్యా ఇక్కడికి వచ్చి నాలుగేళ్ళయింది. మొన్ననే మూడు నెలల క్రితం పెళ్ళి అయింది. తాను చదువుకుంటానంటే అక్కడనే ఉంచాను. మా అత్తయ్య కూతురేలెండి" అన్నాను నవ్వుతూ.

"అదృష్టవంతురాలు. చదువుకునేందుక్కూడా ఒప్పుకునేవాళ్ళు దొరకడం అదృష్టం కదూ!" అంది.

నేనేమీ మాట్లాడలేదు ఆవిడేదో చెప్పబోతూందని తెలుస్తూనే ఉంది. అందుకవకాశమివ్వాలి కదా!

"మా కుటుంబం గురించి, అందులో ముఖ్యంగా నన్ను గురించి మీరు వినే ఉంటారు" అంది ఆవిడ.

ఎటువంటివని ఆవిడ ఉద్దేశమో తెలియలేదు నాకు. అందుకే మాట్లాడలేదు.

"నన్ను గురించి—నా నడత మంచిది కాదనీ, చెడిపోయిన దాన్ననీ, మా ప్లీడరుగారితో కలిసి. ." అని కాసేపాగి "నా బిడ్డల సాక్షిగా, నా ఆత్మ సాక్షిగా చెబుతున్నాను. నేనే పాపం ఎరగను. మా ఇంట్లో ఎవ్వరూ ఏ పాపం ఎరగిరండి. ఏ లోకాన ఉన్నారో ఆ మహారాజు—వారి మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. ఏ తప్పు చేయని దాన్ని నేను." ఆవిడ గొంతు పూడి పోయింది. కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

చూడలేకపోయాను. "ఛ. అదేమిటి! లోకులు కాకులన్నారు. మనం అవి పట్టించుకోకూడదు. వాగనీయండి పోయిందేముంది?"

"అంత తేలిక్కాదు నాయనా! ఆడపిల్లలు కలదాన్ని—వాళ్ళని ఓకింటి వాళ్ళని చేయాలి కదా! నన్ను గురించి అనుకుంటే ఏ గంగలోనైనా దూకగలను. వాళ్ళకి పెళ్ళిళ్ళు కావడం లేదు ఈ ప్రచారం వలన! విసిగిపోయి ఇక పెళ్ళి వద్దంది పెద్ద పిల్ల."

ఏం మాట్లాడాలో తెలియదు ఇటువంటి సన్నివేశాల్లో.

"ఆ మహారాజు వ్యవహార జ్ఞానం కలవారు కాదు. అందర్నీ నమ్మేవారు. అమాయకపు మనిషి. ఆయన పోయాక ఆయన అంత నమ్మకంతో చేసిన పనులు సరిదిద్దడానికి పదేళ్ళు పట్టింది. పొలం ఒకరికి కట్టుబడికి రాసిచ్చేశారు. ఇల్లు ఎవరి స్వాధీనంలోనో ఉంది. మొక్కు మొహం ఎరగని వాళ్ళు వచ్చి "బాబయ్యగారు మీరే మాకు దిక్కు" అని అనడం ఆలస్యం—తాను హామీ ఉండి వాళ్ళు అప్పులిప్పించారు. ఆయన ప్రాణం పోవడం


మేము మిము లను,

బి. ఎ., బికాం., ఎం. ఏ గా చేయగలము.

(మీ ప్రస్తుతపు చదువు ఎంత అయినను పర్వాలేదు)

"పోయిన సంవత్సరము మేము మిమ్మలను బి. ఎ., బికాం., ఎం. ఏ గా చేయగలమని చెప్పియుంటిమి"

కాని

"మా యొక్క స్థిరానుభవము వలన మిమ్ములను ఖండితముగా బి. ఎ., బి.కాం., ఎం. ఎ గా చేయగలమని హామీ యిచ్చుచున్నాము."

★ బి. ఎ., బి. కాం., ఎం. ఎ., కోర్సులు మీ కొరకు మైసూరు విద్యాలయము కల్పించుచున్నది.

★ మీలో 25 సం॥లు పైబడినవారు బి. ఎ., బి.కాం లలో చేరవచ్చును. మరియు 35 సం॥లు పై బడినవారు ఎం. ఎ. లో చేరవచ్చును.

★ తమిళము, తెలుగు, మలయాళము, హిందీ, కన్నడము లేక ఫ్రెంచి భాషలలో ఏదైన నొకదానిని ఎన్ను కొన వచ్చును.

★ మీడియం ఇంగ్లీషు (ఆంగ్లము) మాత్రమే !

★ పరీక్షా కేంద్రములు : మదరాసు, బెంగుళూరు, మైసూరు.

★ మా ట్యుటోరియల్సు పోస్టు ద్వారా మరియు ప్రత్యేకముగ శిక్షణ యివ్వగలదు.

★ పోయిన తరుణం తిరిగిరాదు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన వారిలో చాలామంది మా విద్యార్థులైరి విజయమును పొందిరి.

★ మా కళాశాల పై కోర్సులకు శిక్షణయిచ్చుటలో విశిష్టమైనదిగా ఎన్నుకొనబడినది. మరియు పేరుమోసిన సంస్థ.

★ ప్రాస్పెక్టసు రూ. 2 మాత్రమే !

"KRISHNA TUTORIALS" Phone: 81602

44, Chellapilliar Koil Street, Royapettah MADRAS - 600014

ఆలస్యం—ఈ సమస్యలన్నీ ఒక్కసారి చుట్టుముట్టాయి నన్ను.

పిల్లలా చిన్నవాళ్ళు. ఏం చేసేందుకు అనుభవం లేనిదాన్ని నేను. తోడబుట్టినవాళ్ళు ఎవరూ లేరు నాకు. ఒక్కదాన్నే. మా అమ్మ మాత్రం బతికుంది అప్పటికి. ఆవిడకి మాత్రం ఏం తెలుసు? అయినా కాడికి అన్నీ తెగనమ్మి అమ్మాయి, మిగిలిందే మనదనుకుందాం" అని గోలపెట్టింది.

నాకు పట్టుదల పెరిగింది. రూపాయి సంపాయించడం నా తరం కానప్పుడు దాన్ని పాడు చేసే అధికారం నాకెక్కడిది? అప్పుడు దేవుడిలా వచ్చాడు కృష్ణమూర్తిగారు. అంటే ప్లీడరు గారన్నమాట. మా కుటుంబానికి వచ్చిన చిక్కులన్నీ తీసి మమ్మల్ని మా కాళ్ళమీద నిలబెట్టే వరకు అంత అనుభవం కల ఆయనకే తలకు మించిన పనయింది.

"నాకు అన్న దమ్ములు లేరని చెప్పాను కద నాయనా! నిజంగా నాకు అన్నగారు ప్లీడరుగారే. ఏ తోడబుట్టిన వాళ్ళూ పడనంత శ్రమ పడ్డారాయన. మా ఇంటి చుట్టూ తిరగడం, ఒక్కొక్కర్ని పిలిపించి నయానా, భయానా చెప్పడం. . . ఈ ధ్యాసలో పడిపోయి లోకం ఏమనుకుంటోందో పట్టించుకో లేదు ఆయనా, మేమూ కూడా.

తరవాత తెలిసింది ఆయనకీ, నాకు కలిపి కట్టిన కథ. అంతకన్న మహా పాపం ఉండదు. ఈ వూరిలో ఎవ్వరికీ అసలు విషయాలు అక్కర లేదు. నా బిడ్డల మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. నా కాయన అన్నగారి లాంటి వాడు. అంతకు మించి ఏ పాపమూ ఎరగని దాన్ని నేను."

నాకు చాలా విచారం కలిగింది. లోకం ఇంత గుడ్డిగా ఎలా ఉంటుందో అనిపించింది, ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు నిలబడలేరు— ఆ బరువుకు తామూ కుంగి పోతామని. అయితే ఎవరన్నా ధైర్యం చేసి నిలబడితే వాళ్ళకి లభించే ప్రతిఫలం ఇది.

"మీరేమీ అబద్ధం ఆడ నక్కర లేదు. మీకు మా నిజాయితీ మీద నమ్మకం కలిగితే అది మీ బాబాయిగారికి చెప్పి ఒక ఆడపిల్లని ఒకింటిదాన్ని చేయండి" అంది ఆవిడ చివరికి.

ఆ తరవాత ఆ సాయంత్రం అంతా చాలా సరదాగా గడిచి పోయింది. సుజాత చాలా చక్కగా పాడింది. పైగా అనవసరమయిన సిగ్గులకి పోరు ఆ ఇంటిలోవే వాళ్ళెవరూ అనిపించింది నాకు.

"మా మిసెస్‌ని సెలవుల్లో తీసుకొస్తే మా ఇంటిలోనే ఉంచాలి రావుగారూ. మీ కెటూ గది తప్పించి ఇల్లు లేదు గద" అంది సుజాత చెల్లెలు సువర్ణ. ఆఖరి అమ్మాయి పేరు సువర్చలట."

" 'సు' అంటే మంచి. కనక మీ ఇంట్లో అందరూ మంచివారే నన్నమాట" అన్నాను నవ్వుతూ. అప్పుడు చెప్పారు—వాళ్ళఅమ్మగారి పేరు సుగుణట. ఇంకో ఇద్దరాడపిల్లలు పుడితే పేర్లు దొరక్క బాధ పడే వాళ్ళనుకుంటూ వీళ్ళు.

గోపాలరావు చెప్పాడు మరునాడువాళ్ళ ప్లీడరుగారు తీసుకు రమ్మన్నారుట వాళ్ళ ఇంటికి నన్ను.

ఆ రోజు వాళ్ళ ఇంట్లోనే భోజనం చేశాను.

మరునాడు మళ్ళీ ఆఫీసు కొచ్చాడు తను. కాసేపు బజారులో తిరిగి సరిగా ఆరు గంటలకి ప్లీడరు గారింటికి వెళ్ళాము. పెద్ద మేడ ఆయనది. 'ఇన్', 'అవుట్' గేట్లు, చక్కటి పూల మొక్కలు, పోర్టికో—ఆధునికంగా కట్టబడిన ఇల్లు.

మేం వెళ్ళేసరికి ఎవరో చాలా మంది బయట వరండాలో కూర్చుని ఉన్నారు. ఇంకా లోపలికి అడుగు పెట్టకుండానే "కమిన్" అన్నా డాయన.

"నమస్కారమండి" అన్నా న్నేను.

"రెండు నిమిషాలు ముందొచ్చారు.దట్సాల్ రైట్. ఆలస్యంచేస్తారేమో ననిభయపడ్డాను. చూశారుగా— అవతల చాలా మంది వెయిట్ చేస్తున్నారు. నెక్స్టు నా మాట మన్నించి వచ్చి నందుకు థాంక్స్."

"దాని దేముందండి" అన్నా న్నేను.

"నో. పని మీది కాదు; మాది. రావలసింది మీరు కాదు; నేను. అయినా మీరు వచ్చారంటే .గ. . గోపాల్, నువ్వింక వెళ్ళు. మాస్టార్ని నేను డ్రాప్ చేస్తాను" అన్నారు.

గోపాలరావు నా వంక ఒకసారి చూసివెళ్ళిపోయాడు.

ఆయన మాట్లాడకుండా స్టీరియో ఆన్ చేశాడు. శ్రావ్యమయిన సితార్ వాద్యం రావడం మొదలయింది. దాన్ని తక్కువ శబ్దంలో పెట్టి టెలిఫోన్ దగ్గరకు వెళ్ళాడు. ఏదో నంబరు డయల్ చేసి "హలో, కృష్ణమూర్తి స్పీకింగ్. ఆఁ ఆఁ నమస్కారం. మా వాళ్ళు మాటనీకి వచ్చినట్టున్నారు. . . పిక్చరయిపోయిందా? వెళ్ళిపోయా రన్న మాట. దట్సాల్

"మనీషె" బ్యూటీ సెలూన్ బొంబాయికి చెందిన శ్రీమతి డి. కాంట్రాక్టర్ ఒక గణుతికెక్కిన హెయిర్ డిజైనర్.
ఆమె యిలా అంటున్నారు:

"ప్రతి స్త్రీకి ఆమె వ్యక్తిత్వంతో పాటు ఆమె జుట్టు కూడా వేరుగా ఉంటుంది. ఇహ, గ్లీమ్ శ్రేణిలో గల షాంపూలలో సరిగ్గా మీకేంకావాలో నాకు తెలుసు."

ప్రతీ గ్లీమ్ షాంపూ దానిలోని ప్రత్యేక పదార్థాల మూలంగానూ, పుష్కలమైన నురగమూలంగానూ పూర్తి ఫలితాలను ఇస్తుంది. మీ జుత్తు ఏ రకానికి చెందినది అయినా, గ్లీమ్ మూలంగా దానికో కొత్త అందం సమకూడుతుంది. దాని ఫ్రెంచి సుగంధం మిమ్మ అంటిపెట్టుకునే వుంటుంది—ఎంతో పొదుపు కూడా.

| గ్లీమ్ రెగ్యులర్ | గ్లీమ్ ఎగ్ | గ్లీమ్ టానిక్ |
| --- | --- | --- |
| మామూలు రకపు ఆరోగ్యకరమైన జుత్తును, పట్టులా, పరిశుభ్రంగా యథేచ్ఛగా దువ్వ కొనేలా చేస్తుంది. | బలహీనమైన జుత్తును పరిశుద్ధ గ్రుడ్డు ప్రొటీన్‌తో శక్తివంత మైన, ఆరోగ్యవంత మైన దట్టమైన జుత్తుగా రూపొందిస్తుంది. | చుండ్రు, దురదలతో బాధపడేవారి సమస్యలతో కూడు కొన్న జుత్తును శుభ్రపరుస్తుంది. |



ఇప్పుడు
వీలైన 60 మి.లీ.
సైజులో కూడా




G-37 R

గ్లీమ్
షాంపూ
ప్రఖ్యాత హెయిర్ డ్రెసర్ల మెప్పు పొందినది.

Geoffrey Manners & Co. Ltd.

స్థాపితం : 1910

**ఊరగాయలకు అమూల్యమైన నూనెలు**

అగ్‌మార్కు కాబడిన

# A. S. బ్రాండ్ పప్పు నూనె
# మేనను బ్రాండ్ నువ్వుల నూనె

వూరగాయలను నెత్తబడనీయవు — బూజుపట్టనీయవు
కాలాకాలము నిల్వయుంచును. — అమితముగు రుచిని కలుగజేయును.
16, 4, 2 కేజిల డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలును గమనించుకొనుడు.

డిపోలు : ★ డా. వులక్కి స్ట్రీటు, తెనాలి. ఫోన్: 150
★ 1—3—166 రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్: 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల. బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు గలరు.

Manufacturers:

**అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట.**

ఇండియాలో కెల్ల పెద్ద అగ్‌మార్కు జింజిలీ ఆయిల్ పేకర్సు

## మీ అబ్బాయి చదువు - ఉజ్జ్వల భవిష్యత్తు - త్వరపడండి

**తాడికొండ, సర్వేల్లి, కొడిగన్‌హల్లి రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు అడ్మిషన్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ప్రారంభమయినది.**

**గవర్నమెంటు అడ్మిషను పరీక్షలు పాసై స్కాలర్‌షిప్‌తో చదువు!**

షరా: షెడ్యూల్డు జాతుల వారికి, డిఫెన్సు సర్వీసులో వున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్లు. హైదరాబాదు, ఋషివాలీ పబ్లిక్ స్కూల్సు ప్రవేశ పరీక్షల కోచింగ్‌కు వెంటనే చేర్పండి.

స్థాపితం : 1962 ఫోన్: 22084

# శ్రీ విద్యావిహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)
రింగ్ రోడ్, లలితానంద నగర్,
నవభారత్ గెస్టుహౌస్ దగ్గర, గుంటూరు-522 006.

**పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణములో బాల బాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి కలదు**

## నర్సరీ నుండి 8 వ తరగతి వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో బోధన
స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు.
**వివరములకు వెంటనే ఉచిత ప్రాస్పెక్టస్‌కై వ్రాయండి.**

ప్రిన్సిపాల్: **యం. వి. పూర్ణచంద్రరావు B.A.B.T.**

డైరెక్టర్: **యం. వి. రామకృష్ణారావు**

రైట్. ఏమీ లేదు కారు కోసం. .. మీ కారా? నో, నో. అంత అర్జంటు కాదు లెండి. 'షోరూమ్‌ వెళ్ళి ఉంటారు. బట్ట లేవో కావాలన్నారు. నో. నో నేను ఫోను చేస్తా లెండి. థాంక్యు"అని ఫోన్ కట్ చేసి మళ్ళీ డయల్ చేశాడు. "వెంకటేశ్వర షోరూమా... నేను కృష్ణమూర్తిని లాయర్. . . నమస్కారం. నమస్కారం. ఇప్పుడే వచ్చారా. వాళ్ళని త్వరగా కొనవలసినవి కొనుక్కొని సెవెన్ కల్లా ఇంటికి వచ్చేయమనండి ... కారు కావాల్లెండి నాకు బై సెవెన్ థాంక్యూ" అని పెట్టేసి పక్కనే ఉన్న బజర్ నొక్కాడు. కాసేపటికి ఒక కుర్రాడు వచ్చాడు."

"అబ్బాయిగారు ఉన్నాడా?" అడిగాడు.

"లేరయ్యా. సినిమాకి వెళ్ళారు."

"స్కూటరేసుకు వెళ్ళాడా?"

"అవునండయ్యా."

"లక్ష సార్లు చెప్పాను. ఈ టైములో రష్ ఎక్కువ, నేను కెళ్ళొద్దని . . . వెళ్ళు" అని మళ్ళీ డయల్ చేశారు. "హలో, శ్రీనివాస టైప్‌ఇన్‌స్టిట్యూటా కృష్ణమూర్తి అడ్వకేట్ స్పీకింగ్. టట్వాల్ రైట్. డిక్టేషన్‌కి వస్తానన్నారు. మా వాడు రాలేరు లేం డివాళ. సెలవు పెట్టాడు. కమ్ బై నైన్. గెస్ట్ వచ్చారు. అప్పటి దాకా పనుంది నాకు" అని పెట్టేసి నా వంక చూశాడొక నిమిషం.

నా కీ హడావుడి చిరాగ్గా ఉంది.

సిగరెట్ వెలిగించుకుని "హావ్ వన్" అంటూ చేయి చాపా డాయన.

అది చాలా ఖరీదయిన సిగరెట్. నవ్వి "థాంక్స్— అలవాటు లేదండి" అన్నాను.

"గుడ్" అని గబగబ వెళ్ళి ఫ్రిజ్ తెరిచి "హాట్ అలవాటుందా" అని అడిగా డాయన.

"లేదండి"

"గుడ్"అని ఒక సాఫ్ట్ డ్రింక్ తీసి దాన్ని వోపెన్ చేసి స్ట్రా వేసి ఇచ్చారు.

నేను అందుకుని తాగుతున్నాను.

అప్పుడు నా కెదురుగా వచ్చి కూర్చుని నా కళ్ళలోకి సూటిగా చూస్తూ "నన్ను గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగా రాయన.

నాకు అలా ఎవరయినా అడిగితే చిరాకు. అహంకార లక్షణం అది అని నా అభిప్రాయం. . . కాని పెద్ద వాడు కావటాన మాట్లాడకుండా వూరుకున్నాను.

"చెప్పండి నిష్కర్షగా—ఏం అనుకోను".

"మీరు బాగా డబ్బున్న వారు."

"కరెక్ట్. మా ఇల్లు చూశారా?"

"బయట నుంచి చూశాను. చాలా ఖర్చయి ఉండాలి."

"కరెక్ట్. చెప్పండి. మొహమాట పడకండి"

"డబ్బు మీరు సంపాదించినదే. అంటే మీరు సూ రిచ్."

"కరెక్ట్."

"కారుంది, స్కూటరుంది, ఫ్రిజ్ ఉంది. వూళ్ళో పలుకుబడి ఉంది. మహాడుపువ్వులు ఆరు కాయలుగా ఉంది మీ జీవితం."

"ఎస్, నెక్స్ట్."

"ఇవన్నీ ఇతరులు గ్రహించాలన్న తపన ఉంది. మీరు గొప్పవాళ్ళన్న విషయం ఇతరులకి తెలిసేలా చేస్తారు" అని కాసేపాగి, "మీకు ఇగో ఎక్కువ" అన్నాను.

"బాగా చెప్పారు" అని లేచి వెళ్ళి డ్రాయరు లోంచి ఒక ఆల్బం తీశాడాయన. దాన్ని నా కళ్ళ ముందు పెట్టి మొదటి పేజీ తీశాడు. "చూడండి ఫోటో" అన్నాడు.

"చూశాను" అన్నాను. అదేదో వయసులో పెద్దాయనది—పాత ఫోటో.

పేజీ తిప్పాడు. "ఇది కూడా చూడండి."

గ్రూప్ ఫోటో అది. కొడుకులు, కోడళ్ళు, మనవళ్ళు, కొడళ్ళు వగైరాలతో తీయించుకుంటారే ఆ బాపతు. మధ్యలో కుర్చీలో కూర్చుని ఉన్నాడు ఇందాకటి ఫోటోలో ఆయన.

"చూశాను" అన్నాను.

"వెనక వరసలో ఆడమనిషి నెవరినైనా గుర్తు పట్టగలరా?" అడిగాడు.

నా కిదంతా చిరాగ్గా ఉంది. అయినా ఓపికగా చూశాను. నిజంగానే ఒకావిడని గుర్తుపట్టాను. "గోపాలరావు వాళ్ళ అమ్మ" అని కాసేపాగి 'సుగుణ గారు' అన్నాను.

"కరెక్ట్. ఆవిడ పక్కనున్న ఇతను ఆవిడ భర్త. పోయాడు. నా ఫ్రెండు— మే మిద్దరమూ ఒకీడు వాళ్ళమే! ఈ మొదటి ఫోటోలో ఆయన అతని తండ్రి. అంటే గోపాలరావు తాతగారు. నాకు అన్నదాత" అని ఆల్బం మూసేసి నా ముందుకి వచ్చి కూర్చుని "ఇందాక నుంచి నా సంపద, నా పరపతి, నా హోదా చూపించాను. అవన్నీ నాకు రావటానికి కారకుడు ఆయన. ఈ నాడు ఈ కృష్ణమూర్తి ఇలా ఉన్నాడంటే దీనికంతకూ మూల పురుషుడు ఆయనే.

అందువలన ఆయనకి, ఆయన కుటుంబానికి నేను నా జీవితాంతం ఋణపడి ఉంటాను. అటువంటి కుటుంబానికి మచ్చ తెస్తానా రావుగారూ?" అడిగా డాయన.

ఆయన కళ్ళల్లో నీటి పొర కనపడింది నాకు.


"ఆవిడ గోపాలరావు వాళ్ళ అమ్మ. నాకు చెల్లెలు లాంటిదండి. నాకు అన్నం పెట్టిన కుటుంబ మండి అది కలలో నైనా ఆ కుటుంబానికి చెడు తలపెట్ట గలనండీ?"

నేనేమీ మాట్లాడలేదు.

"ఎన్నో, ఆవిడ్ని కలుపుకుంటూ ఊరంతా చెప్పుకునే అసహ్యమైన కథలు మీరూ వినే ఉంటారు ... నాది, వీళ్ళది ఒకటే ఊరు. కులాలు వేరు. నేను చాలా బీద కుటుంబంలోని వాడిని. చదువుకోవాలనే కోరిక తప్ప అందుకు అవకాశం ఏమాత్రం లేని వాడిని. మా ఊళ్లో బడి అయిపోగానే మా నాన్న నన్ను చదువు మానేయమన్నాడు. పొలాల్లో పనులకి వెడితే ఆయనకి సాయం నాలుగు రూపాయలు సాయం చేసి పెడతానని ఆయన ఆశ.

నాకు చదువుకోవాలన్న పట్టుదల బాగా ఉండేది. మా ఊళ్లో పొలం ఉంది. ఈ ఊళ్లో కాపురం ఉంటున్నారు వీళ్ళ తాతగారు. ఆయన పేరు వీర్రాజుగారు. కరణంగారు అనే వాళ్ళు అందరూ ఆయన్ని.

మా నాన్నకి చెప్పకుండా ఒక రోజు పొద్దున్నే పారిపోయి వచ్చేశాను. ఆయన జపం చేసుకుని






వరండాలో కూర్చుని ఉన్నారు. నమస్కారం పెట్టాను.

"ఎవరబ్బాయివిరా?" అడిగారు.

చెప్పాను. "చదువుకోవాలనుందండి" అన్నాను.

"మీ నాన్న వడుగు" అన్నా రాయన.

"అడిగానండి. చదివించ నన్నాడు" అన్నాను.

ఆయన కాసేపు నా వంక చూసి "మార్కులెలా వచ్చాయి నీకు" అన్నారు.

చెప్పాను. నా కన్నీ ఎనభయి ప్రాంతాల వచ్చేవి.

"నేంచుకున్నావా మాస్టర్నడిగి?"

"నరస్వతోత్తండి" అన్నాను. ఆయన ఆ మాటనేసరికి నాకు ఏడుపొచ్చేసింది.

"హోరోరి, వూరికే అన్నాలేరా—ఏడవకు. సరేగాని మీ నాయనకి చెప్పొచ్చావా?"

నేను చెప్పిరాలేదు. కాని ఆ మాట చెబితే ఆయనకు కోపం వస్తుందని మాట్లాడలేదు.

"హోరి వెధవా, తప్పుకాదురా? ముందు ఐది గుంజీలు తీయి" అన్నారు.

మాట్లాడకుండా తీశాను.

"సరేగాని చద్దన్నం తినొచ్చావా?"

తలూపాను. కాని తినలేదన్న విషయం ఆయన గ్రహించేశారు లాగుంది. "నన్నాసీ, లోపలి కెళ్ళు ముందు. అమ్మగారు అన్నం పెడుతుంది, తినికూచుండు" అన్నారు.

తనుకూడా భోజనం చేశాక "ఒరే కృష్ణా, నీ మాటలు నమ్మక్కాదు కాని, నేను పరీక్ష పెడతాను, రాస్తావురా?" అని అడిగారు.

"ఊ" అన్నాను బింకంగా. కాని భయంగానే ఉంది. అంత పెద్దాయన ఏం పరీక్ష పెడతారోనని.

నాలుగు లెక్కలు, ఇంగ్లీషు డిక్టేషన్, సుమతీ శతకం పద్యాలు రెండు—ఇలా ఒక పరీక్ష పెట్ట రిచ్చారు. దేముణ్ని తలచుకుని రాశాను. ఆయనే దిద్దారు. "నిజమేరా నువ్వన్న మాట! పో, మా అబ్బాయితో ఆడుకో" అన్నారు.

ఈ లోపలే నాకు తెలియకుండ మా వూరు కబురందడం ఆఘ మేఘాల మీద మా నాన్న రావడం జరిగిపోయింది. వస్తూనే "కరణంగారూ, మా వెధవ చెప్పకుండా పారిపోయొచ్చాడండి. మక్కెలిరగ్గొట్టెయ్యకపోయారా" అన్నాడు.

మా నాన్నని చూస్తూనే నా ప్రాణం ఎగిరిపోయింది.

"ఒరే సన్నాసి! ఎందుకురా కుర్ర వెధవను అలా కసుర్తావు? నీ కొడుకు బుర్రున్న వాడేంయ్—చదివించలేకపోయావూ?" అన్నా రాయన.

"మీకు తెలిందేముంది కరణంగారు, నాకున్న ఎకరంతో అడ్డీ చదివించేదా కుటుంబం గడిపేదా!"

"అవున్లేరా కోటీ, వాడిక్కడుంటాడ్లే. నీ కేమయినా ఇబ్బందా?"

"అయ్యబాబు, తమరి దగ్గరుంటే నా కిబ్బందేటండి! నేననేది అదేనండి. ఎవరయినా తమరి లాంటోరి దగ్గర ఎనిక్కుదురుకోమన్నాను. లగెత్తుకొచ్చాడు. చదువు కావాలట చదువు!"

"అవునురా, నా దగ్గర చదువుకునేందుకే. పనిక్కాదు!" అన్నారు ఆయన.

నేను, మా నాయన కూడా తెల్లబోయాం.

"కోటారేయ్. వాడికి బుర్రుందిరా, చదువుకోనీ. తప్పకుండా పాసయేదాకా చదివిద్దాం. తప్పొదా—నా దగ్గరే జీతగాడిగా పెట్టిస్తాను. అంతే మాట, నీ తిప్పలు నువ్వు పడు. వాడిని మరిచిపో" అన్నా రాయన.

నా ఆనందానికి అవధుల్లేవు.

నా జీవితంలో ఎక్కడా తప్పనూ లేదు, తప్పు చేయనూ లేదు. స్కాలర్‌షిప్‌లు వచ్చేవి నా మార్కుల వలన. మిగిలినదంతా కరణంగారే చూసేవారు" అని గభాలున లేచి "ఇటు రండి నాతో" అని తన ఆఫీసు రూంలోకి తీసుకెళ్ళా రాయన.

"చూడండి" అన్నారు.

నేను చుట్టూ చూశాను. ఆయన కూర్చునే కుర్చీకి ఎదురుగా ఇందాకటి ఫోటో పెద్దది గోడకి తగిలించి ఉంది. దానికి ఒకవైపు వెంకటేశ్వరస్వామి, మరొక వైపు లక్ష్మి సరస్వతి, వినాయకుడు, కలిసి ఉన్న పటం—వాటి కింద ట్యూబ్‌లైట్. మూటికీ పెద్ద పెద్ద దండలున్నాయి.


రూ. 74 విలువచేసే ఉచిత* బహుమతులు
ప్రపంచంలోని మొట్టమొదటి కండ పుష్టిని పెంచే సాధనం బుల్‌వర్కర్ కొన్నప్పుడు

*ప్రత్యేకమైన బుల్‌వర్కర్ స్పోర్ట్స్ షర్ట్–మేలైన ఈజిప్షియన్ ప్రత్తితో ఫ్యాషన్ చిందేలా రూపొందించబడినది. మామూలప్పుడు వేసుకునేందుకు, వ్యాయామం చేసేటప్పుడు వేసుకునేందుకు అనువైనది. 3 సైజులలో దొరుకుతుంది.

*బుల్‌వర్కర్ పెట్టుకునేందుకు కేస్–మేలైన నాణ్యతగల మన్నికైన సరుకుతో తయారు చేయబడింది.









10 రోజులలో కూపన్ పోస్ట్ చేసిన ఎడల ఈ బహుమతులకు అర్హులు

MAIL ORDER SALES PVT. LTD. (Order Dept. BWC-POR-Tel).
15, Mathew Road, Bombay 400 004.
PW-16

14 రోజులు ఇంట్లో వాడి చూసేందుకు నాకు బుల్ వర్కర్ వెంటనే పంపండి. దీనివలన ఫలితాలు నాకు పూర్తిగా సంతృప్తికరం కానిచో నేను మీరు పంపిన వాటనన్నిటినీ తిరిగి పంపివేసి, నా డబ్బు (పోస్టేజి, రవాణా కయే ఖర్చులు మినహాయించి) నేను తిరిగి తీసుకుంటాను.

సరియైన బాక్సు ☑లో టిక్ పెట్టండి.

☐ రిజిష్టర్డ్ పోస్ట్ పార్సెల్‌లో పంపండి. నేను రూ. 244 (అదనంగా రూ. 15 పోస్టేజి రవాణాకి) చెక్/డ్రాఫ్ట్/ఇండియన్ పోస్టల్ ఆర్డర్/మనీ ఆర్డర్ ద్వారా పంపిస్తున్నాను.
నం. తేది.

☐ వి.పి.పి. ద్వారా పంపండి. అందుకోగానే నేను పోస్ట్‌మేన్‌కి రూ. 259/- చెల్లిస్తాను.

పేరు :..............................
చిరునామా :..............................
.................... పిన్‌కోడ్ :....................

స్పోర్ట్స్ షర్ట్ సైజ్ ☐ చిన్నది ☐ మీడియమ్ ☐ పెద్దది.





త్వరపడండి! త్వరపడండి! త్వరపడండి! నేడే కూపన్ పోస్ట్ చేయండి
AVAILABLE AT LEADING STORES AND AT OUR SHOWROOM AT ABOVE ADDRESS

"మాశాఠా మాస్టారూ, నాకాయన ప్రత్యక్ష దైవం! ఆయన కుటుంబానికి సేవచేసే అవకాశం లభించడం నా అదృష్టం అనుకున్నాను. నా శక్తి యుక్తులన్నీ ఉపయోగించి వాళ్ళని గట్టెక్కించాను. ధన్యుడ నయ్యాననుకున్నాను.

కరణంగారెంత తెలివిగలవాం ఆయన కొడుకు ఈ గోపాల్ వాళ్ళనాన్న—అంతటి అమాయకుడు. అతను చేసిన పిచ్చి పనులన్నీ సరిదిద్దే ధ్యాసలో వాళ్ళ ఇంటి చుట్టూ తెగ తిరిగేవాడిని రాత్రి పగలూ అనక. అదే కొంప ముంచింది.

మా కరణంగారి సాక్షిగా మాట్లాడుతున్నాను. మనసా వాచా నే నే తప్పూ చేయలేదు. సుగుణ గారిని నేను చెల్లెలిలా భావించాను. ఆవిడా నన్ను "అన్నయ్య గారు" అని నోటి నిండా పిలుస్తుంది. . .తెలియక చేసిన తప్పు నా జీవితంలో ఇదొక్కటే—నిప్పులాంటి వాళ్ళ కుటుంబానికి తీరిపోని అపవాదు వచ్చేలా చేశాను.

మిమ్మల్ని వేడుకుంటున్నాను. మీ బాబాయి గారికి మీరు చెప్పి ఈ పెళ్ళి జరిగేలా చూడండి" అన్నా రాయన.

"తప్పకుండా ప్రయత్నిస్తానండి" అన్నాను. కాని మా బాబాయి నే మాత్రం ఒప్పించగలనన్నది నాకూ అనుమానమే. అయితే ఒక్కటే అనుకున్నాను "ఇలా వూరంతా అనుకుంటున్నారు అయితే అదంతా అబద్ధం" అని చెప్పడమెందుకసలు? చెప్పకపోతే పోలా!"

ప్లీడరుగారింట్లోనే భోజనం చేసి ఆయన కారులోనే రూం దగ్గర దిగాను.

చదువుకున్నది ఒక వూళ్ళో. ఉద్యోగరీత్యా ఉండేదిమరొక వూళ్ళో అయిన నాకు ఆఫీసు వాళ్ళని మినహాయించి బయట స్నేహితులుండేవారు కారు. ఆఫీసు దాటాక ఆఫీసు విషయాలు మాట్లాడడం అన్నా, వినడం అన్నా నాకు విసుగు. అందువల్ల ఇన్నాళ్ళూ సాయంత్రాలు, ఆదివారాలు గడపడం పెద్ద సమస్య అయిపోయేది. ఇప్పుడు గోపాలరావు వాళ్ళ కుటుంబంతో పరిచయం కావడం నా ప్రాణానికి తెరిపిగా ఉంది. వాళ్ళింట్లో సినిమాలు, కథలు, నవలలు, పాటలు—వీటితో కాలక్షేపం అయిపోతూంది. అతను ఇంచుమించు నా ఈడు వాడు. అందరం కలిసి సినిమాలకి పోయేవాళ్ళం.

ఆఫీసులో మాత్రం అంటూండేవాళ్ళు సాంబమూర్తి, ప్రసాదరావు వగయిరాలు "ఈ మధ్య మన వాడికి శలవులు, సాయం సమయాలు సరదాగా గడిచి పోతున్నాయి" అని.

దాని కింకొకరు "అవును. మనమందరం పెద్ద వాళ్ళం—ఎవరితో మాట్లాడతాడు? అక్కడంతా వయసులో ఉన్నవాళ్ళు" పడుచుతనపు రైలు బండి—శరవేగంతో పోతూంది. నువ్వు నేను డొక్కు బస్సులం!" అని.

నవ్వి ఊరుకునేవాడిని—వాళ్ళే నిజం మాట్లాడుతున్నప్పుడు ఇంక మాటలు దేనికి?

ప జాతి వాళ్ళతో అంటూండే వాడిని "మా అవిడ్ని తీసుకొస్తే ఈ వూళ్ళో తోచక చస్తుందని భయపడే వాడినిన్నాళ్ళూ. ఇక భయం లేదు. మీ ఇంటికి దగ్గరగా ఇల్లు తీసుకుంటాను. నే వెళ్ళగానే తాళం పెట్టి మీ ఇంట్లనే కూర్చుంటుంది" అని.

"మా ఇంట్లోనే రెండు గదులు ఖాళీ చేసిస్తాం. అక్కడే ఉండండి" అనేవాళ్ళు వాళ్ళు.

మా లక్ష్మీకాంతం బాబాయికి గట్టిగా ఉత్తరం రాసేశాను. "చాలా మంచి కుటుంబం. సంస్కారం గల వాళ్ళు. మీ రెప్పు డొచ్చేదీ నాకు తెలియబరచమని. దాని కాయన సమాధానం రాశాడు 'సంక్రాంతి పండగకి వాడ రెండు రోజులు ఉండి వెళ్ళి వస్తాడు—ఎండగ శలవలు రెండు రోజు లిచ్చారు కదా. అప్పుడు చూపిద్దాం అన్నిను. నువ్వు అక్కడే ఉండు. ఏ వేళప్పుడు వస్తామో తెలియదు కద. అందరం కలిసి తిరిగి వచ్చేద్దాం" అని.

పండగ పూటా ప్రయాణం చూస కోకుండ ఈ శక్తేమిటి అనిపించింది నాకు. అంతే ఆఫీసులో కూడా పనెక్కువుండటం వల్ల మరో రెండు రోజులు ఈ వడిగితే ఎటూ ఏడుస్తారు. కనుక ఇదే మంచిదని వూరుకున్నాను.

పండగ రెండు రోజులూ వాళ్ళింట్లోనే భోజనాలు నాకు. నేను వద్దని బతిమాలినా వాళ్ళు వినలేదు. "మా వలన మీరు వూరు వెళ్ళకుండా ఆగిపోతే హోటల్లో తినమంటామా?" అని. సరే, దానికి ప్రతిగా నేను వాళ్ళ నందర్ని సినిమాలకి తీసుకు వెళ్ళాను.

ఆ విధంగా పండగలు చాలా సరదాగా గడిచి పోయాయి కాని, బాబాయీ లేడు, ఆయన కొడుకూ లేడు.

ఉత్తరం రాస్తే సమాధానమూ రాలేదు.

ఒక రోజు రోడ్డు మీద సుబ్బరామయ్యగారు తగిలాడు. ఆయన మాకు దూరబ్బంధువు. అంటే మా నాన్నగారికి వేలు విడిచిన చెల్లెలు మొగుడు "ఏమయ్యా విశ్వం, మంచి జోరుగా పోతున్నావు ఎందాకా?" అని నవ్వి "మొన్న లక్ష్మీకాంతం వచ్చాడు, తెలుసా?" అడిగాడు.

"మా బాబాయా?"

"సాక్షాత్తూ వచ్చి వెంటనే వెళ్ళి పోయాడులే."

"ఎప్పుడండి? నా కృ‌వబడలేదే."

"నిన్న కాక మొన్న. ఏంతా—ఒక్క పూట ఉన్నాడ లే. వస్తా మరి" అని నవ్వుతూ వెళ్ళి పోయాడాయన.

నాకు ఒళ్ళు మండి పోయింది. పండక్కి పోకుండా ఉన్నది నేను ఆయన పనిమీద. అటువంటిది. . .

గదికి వెళ్ళేసరికి టెలిగ్రామ్ వచ్చిందిట. ఇంటి వాళ్ళు తీసుకుని ఉంచారు. నాన్నగా రిచ్చారది—సాయంత్రం వస్తున్నారట. స్టేషనుకి రమ్మనమని—

నా కేమీ అర్థం కాలేదు.

రైలాగగానే దిగిన జనాభాని చూసే మతి పోయింది. మా అమ్మ, నాన్నగారు, అత్తయ్య, మామయ్యగారు—అంటే మా ఆవిడ తలి దండ్రులు అన్నమాట—ఆ వెనగ్గా సిగ్గు పడుతూ నిలబడి ఉంది సాక్షాత్తూ మా ఆవిడ గిరిజ.

"ఇదేమిటి? నే మండేది గదిలో కద" అన్నాను అమ్మతో.

"తెలుసులేవోయ్ ఎక్కడుంటున్నావో, ఏం చేస్తున్నావో అన్నీ తెలుసు. వధవ్వేషాలు వేయక పద ఆ గదికే. ఇంటి వాళ్ళతో మాట్లాడతాను" అన్నారు నాన్నగారు.

ఇంటి వాళ్ళతో అందరూ నిమిషాల్లో కలిసి పోయారు అమ్మ, అత్తయ్యా కలిసి. "రాజం మంచి పని చేశారు వదినగారు" అంటూ పొరుగు వాంటిన స్వాధీన పరిచిందా ఇంటావిడ. నిమిషాల మీద వంటలు చేశారు.

రాత్రి గదిలో మా ఆవిడని బుజ్జగించి అడిగాను "హఠాత్తుగా ఇలా ఎందుకు వూడిపడ్డారు అంతా" అని.

అది చెప్పిన మాటల సారాంశం:

"ఈ వూళ్ళో ఒక కుటుంబం ఉందిట. వాళ్ళ సంబంధం గురించి మా బాబాయి నాకు రాశాడట' అసలా కుటుంబం చాలా చెడ్డదయిన కుటుంబంట. ఆవిడకీ ఒక ప్లీడరుగారికీ కొన్నేళ్ళుగా సంబంధం ఉందట."

ఇప్పుడు సంబంధం కోసం వెళ్ళిన వన్ను వాళ్ళ రెండో అమ్మాయి వలలో వేసుకుందట. అందువల్లనే నేను శలవులకైనా కొత్త పెళ్ళాన్ని చూసేందుకైనా వెళ్ళకుండా ఇక్కడే ఉండిపోయావుట."

"ఎవరు చెప్పా రివన్నీ?"

"ఇంకెవరు—మీ లక్ష్మీకాంతం బాబాయిగారు. విషయం చూడాలని రెండు రోజుల నాడు వచ్చారట ఇక్కడికి. అప్పుడు అందరూ ఈ విషయమే చెప్పారుట. ఈ ఇంటి వాళ్ళనికూడా కలుసుకున్నారు. వెంటనే వచ్చి మీ నాన్నగారికి, మా అమ్మకి చెప్పి దాని కాపరం నిలవాలంటే ముందు వెంటనే పిల్ని తీసుకెళ్ళి వాడి దగ్గర దించి రండి, చదువు సంగతి దేముడెరుగు" అన్నాడు.

నాకు ఆనందం కలిగింది—"అయితే ఇక చదువు కోవా?"

"ఊహుం" అంది.

"మరి ఇల్లు ఎలా?"

"అందుకే వీళ్ళంతా వచ్చింది; కలిసి వెతికి. . ."

"ఇక్కడే చాలు" అని దాన్ని దగ్గరకు లాక్కున్నాను.

రాత్రి వెలకువ వచ్చేసరికి కిటికీ లోంచి వెన్నెల గిరిజ మీద పడుతూంది. ముఖం నిర్మలంగా ఉంది. నా దగ్గర ఇటువంటి ఆదరణ లభిస్తుందని అనుకుని ఉండదు. నవ్వుకున్నాను.

మనస్సులో మాత్రం బాధగా మెదిలింది—గోపాలరావు వాళ్ళ కుటుంబం. ఇప్పుడు వాళ్ళు ఒక కట్టు కథ కాదు రెండు కట్టు కథలు ఎదుర్కోవాలి.

ప్లీడరుగారితోపాటు నేనూ పూనుకోవాలి వీళ్ళ పెళ్ళిళ్ళకి—ముందు గిరిజకి సవిస్తరంగా అంతా చెప్పి తను ఒప్పుకున్నాక.

ఆమె మీదికి చేయి వేసి పడుకున్నాను. ఆ నిద్దట్లోనే నా కింకా దగ్గరకు జరిగింది. *

నక్షత్రాల పరిమితిని దాటకుండా ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎదిగినట్లు కాదు.

—యంగ్

మాటలు వ్యక్తం చేయలేని ఔన్నత్యం. వివేకం వాటిలోనే ఉంటుంది.

—షేక్స్పియర్